ప్రజాశక్తి
శనివారం 18 అక్టోబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

టపాసుల వ్యాపారంలో చీకటి వెలుగులు

జోరుగా అనధికారిక విక్రయాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

దీపావళిని పురస్కరించుకుని గుంటూరు, పల్నాడు జిల్లాల్లో బాణసంచా సామగ్రి విక్రయానికి వ్యాపారులు దుకాణాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో అధికారులకు దరఖాస్తులు అందాయి. శనివారం నుంచి దుకాణాలు ప్రారంభం కానున్నాయి. రెండు జిల్లాల పరిధిలో ఏటా రెండు వేల మంది ఈ వ్యాపారంలో నిమగ్నమవుతారు. సగటున రూ.500 కోట్ల వ్యాపారం జరుగుతోంది. హోల్‌సేల్ మార్కెట్ నుంచి ఇప్పటికే రిటైలర్లకు బాణసంచా సామగ్రి కొనుగోలు చేశారు. ఈ నేపథ్యంలో కొంతమంది అనధికారిక విక్రయాలకు టపాసులను నిల్వ చేసుకుంటున్నారు. పండగ సోమవారం ఉదయం నుంచి రాత్రిలోగా విక్రయించే వారు కొంత మంది ఉంటారు. వ్యాపారం చేసుకునేందుకు అనుమతి కోసం దరఖాస్తులు చేసుకుంటే వివిధ శాఖల అధికారులకు భారీగా ముడుపులు చెల్లించాల్సి వస్తుందని అందుకోసం

దీపావళి బాణసంచా విక్రయ దుకాణం (ఫైల్)

ఒక్క రోజు వ్యాపారానికి అధిక ఖర్చుల నుంచి బయటపడేందుకు అనధికారిక నిల్వలు చేసుకుని సోమవారం వ్యాపారానికి సన్నద్ధమవుతున్నారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు సరిగా దృష్టి పెట్టకపోవడం వల్ల ఏటా ఈ అక్రమ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.

హోల్ సేల్ వ్యాపారులకు నిత్యం విక్రయాలు ఉంటాయి. వివాహాలు, పుట్టిన రోజు, ఇతర శుభ కార్యక్రమాలతో పాటు రాజకీయపరమైన కార్యకలాపాలకు, ఎవరైనా చనిపోయినా బాణసంచా కాల్చే సంస్కృతి ఉన్న నేపథ్యంలో ఈ వ్యాపారం నిత్యం జరుగుతుంటుంది. కొంత మంది నిత్యం ఇదే వ్యాపారం చేస్తూ శాశ్వత లైసెన్సులు పొంది ఉన్నారు. వీరే దీపావళి సమయంలో ఎక్కువ దుకాణాలు ఏర్పాటు చేస్తుంటారు. వీరి తోపాటు కేవలం దీపావళి పండగకు ముందు కొద్ది రోజులు విక్రయాలకు తాత్కాలిక అనుమతి తీసుకుని విక్రయాలు చేసే వారు కొంత మంది ఉన్నారు. అలా కాకుండా ఎటువంటి అనుమతీ లేకుండా ఒకటి, రెండు రోజులు వ్యాపారం చేసే వారున్నారు. అయితే కొన్ని కీలక శాఖల అధికారులకు తృణమో...పణమో ముట్టజెప్పి వ్యాపారాలు చేసుకునే వారు మరికొంత మంది ఉంటున్నారు.

అయితే నివాస ప్రాంతాల మధ్య బాణసంచా నిల్వ చేసి పండగ ముందు రోజు విక్రయాలకు బయటకు తీయడం కొంత మంది పరిపాటిగా మారింది. ఏదైనా ప్రమాదం జరిగితేనే ఫలానా చోట

2లో

ఎమ్‌టిఎంసి కార్యాలయం ఎదుట దరఖాస్తులు పట్టుకుని ధర్నా చేస్తున్న పేదలు

ఇంటి స్థలం కోసం జనం నినాదం..

- దరఖాస్తులతో వేలాదిగా తరలివచ్చి ఎమ్‌టిఎంసి ఎదుట బైటాయింపు
- సిపిఎం ఆధ్వర్యంలో పేదల మహాధర్నా - అధికారులకు మూకుమ్మడి అర్జీలు

ప్రజాశక్తి - మంగళగిరి

అద్దె ఇళ్లల్లో ఉంటూ ఆద్దెలు చెల్లించలేక ఆర్థికంగా అవస్థలు పడుతున్న వేలాది మంది తమకు ఇళ్ల స్థలాలు కావాలని నినదించారు. ప్రధానంగా మహిళలు భారీగా తరలిరావడంతోపాటు అర్జీలను పట్టుకుని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైటాయించారు. వికలాంగులు, వృద్ధ మహిళలు సైతం భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నాకు దిగిన జనం అనంతరం తమ దరఖాస్తులన్నింటినీ అధికారులకు ఇచ్చారు. తమకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌కు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. తొలుత సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్‌లాల్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల మందికి ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలే లేని 20 వేల నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తన పాదయాత్ర సందర్భంగా లోకేష్ శిలాఫలకం సైతం వేసి హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆయన హామీనిచ్చి 16 నెలలు గడుస్తున్న ఇంతవరకు అర్హుల జాబితాను ప్రకటించలేదన్నారు. పారిశ్రామిక వేత్తలకు వేల ఎకరాలను కూటమి ప్రభుత్వం పంచి పెడుతోందని, పేదలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మంగళగిరి

ఎమ్‌టిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

2లో

కార్పొరేట్ల కబంధ హస్తాల్లో వ్యవసాయం

- కాపాడుకోవడానికి రైతులు ఐక్యంగా పోరాడాలి
- రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య
- డిసెంబర్‌లో రైతుసంఘం పల్నాడు జిల్లా మహాసభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కార్పొరేట్ల కబంధహస్తాల నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి రైతులంతా ఐక్యంగా పోరాడాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం నరసరావుపేటలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా 'కార్పొరేట్ల కబంధహస్తాల్లో వ్యవసాయ రంగం' బుక్‌లెట్‌ను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల కారణంగా రైతులు సంక్షోభాల్లో

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న వి.కృష్ణయ్య, ఇతర నాయకులు

2లో

ధర్నాలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ పోరాటం

విద్యుత్ భవన్ వద్ద ట్రేడ్ యూనియన్ల స్ట్రగుల్ కమిటీ ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, జెఎల్‌ఎం గ్రేడ్-2ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు, కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలని ఏపీ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ జిల్లా చైర్మన్ దాసరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ధర్నాకు వి.రాంప్రభాకర్, జి.నాగరాజు అధ్యక్షత వహించారు. విద్యుత్ యాజమాన్యం జెఏసి నాయకులతో చర్చలకు మద్దతుగా చేపట్టిన ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసేవరకు, వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేసి, గ్రేడ్-2 కార్మికులకు

2లో

మత్తు కోసం మాత్రలు

- గంజాయి స్థానంలో మరో మందు మింగుతున్న యువత
- విక్రయిస్తున్న షాపు వద్ద అంగలకుదురు గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి - తెనాలి

గంజాయి స్థానంలో యువకులు మరో మత్తుమందులు సేవిస్తున్నట్లు తల్లిదండ్రులు గుర్తించారు. దానిని విక్రయిస్తున్న షాపు వద్ద ఆందోళన చేయడంతో విషయం బయటపడింది. రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అంగలకుదురుకు చెందిన కొంతమంది యువకులు, మైనర్లు ఇటీవలి కాలంలో మత్తులో జోగుతున్నారు. ఓ బాలుడు మత్తుగా ఉండడంతో గమనించిన తండ్రి సోదా చేయగా అల్‌ప్రాజోలం మాత్రల షీట్ లభించింది. ఇది మత్తు ముందుగా గుర్తించిన తల్లిదండ్రులు గ్రామంలో మరికొంతమందిని విచారణ చేశారు. గంజాయికి అలవాటు పడిన యువత అది లభించని సమయంలో ప్రత్యామ్నాయంగా అల్‌ప్రాజోలం టాబ్లెట్స్ ఉపయోగిస్తున్నట్లు నిర్ధారించి, అవి విక్రయిస్తున్న వ్యక్తిని, షాపును గుర్తించారు. బాధిత కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి గ్రామ ప్రధాన సెంటరు నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని

షాపు వద్ద ఆందోళనకారులతో మాట్లాడుతున్న పోలీసులు

అల్‌ప్రాజోలం టాబ్లెట్ల షీట్

2లో

రూ.1.32 కోట్ల బయో ఉత్పత్తులు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని బయో స్టీములేన్ట్ తయారీదారులు, టోకు వర్తకులు, రిటైల్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. ఏడు టోకు దుకాణాలలో రూ.1,01,15,508 విలువైన బయో స్టీములేన్ట్ ఎరువుల అమ్మకాలను నిలిపేశారు. 13 రిటైల్ దుకాణాల్లో రూ.26,10,613 లక్షల విలువైన బయోస్టీములేన్ట్ అమ్మకాలు, పార్సెల్ సర్వీసులో రూ.5,15,566 విలువైన సరుకును సరైన పత్రాలు చూపని కారణంగా, మొత్తంగా రూ.1.32 కోట్ల బయో స్టీములేన్ట్ ఎరువులను అమ్మకాలు నిలిపేశారు. తనిఖీల్లో గుంటూరు, మంగళగిరి, పొన్నూరు, తెనాలి ఎడిఎలు ఎన్.మోహనరావు, టి.శ్రీనివాసరావు, వి.కోటేశ్వరి, ఆర్.విజయబాబు, ఇతర ఎడిఎలు సిహెచ్.తిరుమలదేవి, ఐ.సునీత పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆధార్ నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ నమోదు ప్రక్రియను నెలరోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. విద్యాశాఖ, మహిళ శిశు సంక్షేమశాఖ, నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఏ) తదితర శాఖలతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనన ధ్రువీకరణ పత్రాలు ఉన్నవారు, లేనివారిని గుర్తించాలన్నారు. లేనివారికి వెంటనే దరఖాస్తులు చేయించి ధ్రువీకరణ పత్రాలు పొందాలని, తద్వారా వెంటనే నమోదు చేయవచ్చని చెప్పారు. నెలరోజుల్లో ప్రక్రియ పూర్తికావాలని, ప్రతి ఒక్కరూ ఆధార్‌లో నమోదై ఉండాలని స్పష్టం చేశారు. ఈ నెల 23 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో చేపట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు, కళాశాల విద్య ఆర్‌జెడి కళావతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆహార సరఫరా పక్కాగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే ఆహారం పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. పిఎం పోషన్ - డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమంపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఆహార నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉండరాదని, వంట సామగ్రి భద్రపరచడం నుండే సరైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలుకలు, కీటకాలు వంటివి ఆహార పదార్థాలపైకి వెళ్లకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. శుభ్రమైన నీటిని ఉపయోగించాలని, నీటిని పశువులు, ఇతర జంతువులు తాగకుండా చర్యలు తీసుకోవాలని, దుమ్ము ధూళి పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంట ఏజెన్సీలు, వంట వారు ఆహార పదార్థాలు తయారీ సమయంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డిఇఒ సి.వి.రేణుక పి.యం.పోషన్ - డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజనం కార్యక్రమం వివరాలను తెలిపారు. కార్యక్రమంపై జిల్లాలో నెలకు రూ.3.32 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న మహిళలు

డిజిటల్ టెక్నాలజీతో స్వయం ఉపాధి

ప్రజాశక్తి-గుంటూరు

ఆధునిక సాంకేతిక నైపుణ్యం పెరిగిన నేటి సమాజంలో డిజిటల్ టెక్నాలజీతో స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోగలమని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. చైతన్య కుమారి అన్నారు. శుక్రవారం మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో జనచైతన్య వేదిక హాలులో జరిగిన మహిళా నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి మానవత సెక్రెటరీ కె.సతీష్ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ చైతన్య కుమారి మాట్లాడుతూ టెక్నాలజీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి రంగంలో అద్భుతమైన అభివృద్ధి సాధించగలరని వివరించారు. కార్యక్రమంలో జెకెసి కాలేజీ మహిళా సాధికారత విభాగం వైస్ చైర్మన్ పి.నాగసుశీల, స్టేట్ మేనేజర్ బి.రాధిక ప్రసంగించారు. ప్రముఖ బ్యూటీషియన్ ట్రైనర్ పి.స్వప్న పాల్గొన్న 60 మంది మహిళలకు బ్యూటీషియన్ కోర్సులో భాగంగా శారీ డ్రాపింగ్, లేటెస్ట్ హెయిర్ స్టైల్స్‌పై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు చావా లక్ష్మి సామ్రాజ్యం, ఉప్పల సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కల్పన పాల్గొన్నారు.

టపాసుల వ్యాపారంలో చీకటి వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

నిల్వ ఉన్నట్లు బయటపడుతుంది. లేదంటే యథాతథంగా తమ దుకాణాలు, వ్యాపార సంస్థలు, గిడ్డంగుల్లో నిల్వ చేస్తున్నారు. కొంత మంది వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుంచి బాణసంచా సామగ్రిని చౌకగా తెచ్చి ఎంఆర్‌పిపై 50 నుంచి 70 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నట్లు బోర్డులు పెట్టి విక్రయాలు జరపడం కొంత కాలంగా పరిపాటైంది. ప్రధానంగా తమిళనాడులోని శివకాశీ నుంచి ఎక్కువ మంది బాణసంచా ఎక్కువగా జిల్లాకు తీసుకువస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని పట్టణాల్లో పెద్ద ఎత్తున దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే అనధికారిక విక్రయాలను నిరోధించేందుకు ఎంపిక చేసిన మైదానాల్లోనే విక్రయించాలని అధికారులు నిర్దేశిస్తున్నారు. అయినా కొంత మంది అనధికారికంగా హోల్ సేల్, రిటైల్‌గా వ్యాపారం చేస్తున్నారు. ధనిక వర్గాలకు పెద్ద ఎత్తున గిఫ్ట్ బాక్సుల పేరుతో 50 రకాల వస్తువులను రాయితీపై విక్రయిస్తుంటారు. ఆర్డర్లపై వీటిని సరఫరా చేస్తున్నారు. పేద, మధ్య తరగతి వర్గాలే దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేస్తుంటారు. అయితే అధిక ధరలను బాణసంచా పెట్టెలపై ముద్రించి డిస్కౌంట్లు ఇస్తున్నట్లు ప్రజలు తయారీ దారులు, వ్యాపారులు ఇట్టే బురిడీ కొట్టిస్తున్నారు.

మత్తు కోసం మాత్రలు

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడిని శుక్రవారం రాత్రి నిలదీశారు. షాపు ముందు ఆందోళన చేయడంతో నిర్వాహకుడు పరారయ్యాడు. వెనుక బజారులో ఉన్న ఇంట్లోని కుటుంబ సభ్యులనూ తీసుకుని కనబడకుండా పారిపోయాడు. స్థానికులు దుకాణం వద్ద ఆందోళనను తీవ్రం చేయడంతో సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులతో మాట్లాడారు. దుకాణాన్ని మూసివేయించి, స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కాగా బాలుడి వద్ద అల్‌ప్రాజోలం మాత్రలు లభించినట్లు బాలుడి కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఈ విషయం చర్చనీయాంశమైంది. దీనిపై విచారణ చేస్తామని, ఆరోగ్య శాఖ, డ్రగ్ కంట్రోల్ అధికారులను సంప్రదించి మెడికల్ షాపు నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం చేసేవరకు, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలన్నారు. కారుణ్య నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని, నగదురహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు రూ.కోటి ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు రూ.192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించవచ్చని, అరియర్స్ చెల్లించవచ్చని, పీస్‌రేట్ వర్కర్లయిన ఎస్‌పిఎం స్పోర్ట్స్ హమాలీలకు, మీటర్ రీడర్లకు, పిసిఎలకు, ఎటిఎం లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం చెల్లించవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ఉద్యోగులకు, జేఈ, జేఏ, కన్వర్షన్ ఇవ్వాలని ఒకవైపు ధరలు పెరుగుతున్న పెండింగ్ డిఏలు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని, లేకుంటే సమ్మెకు సైతం సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ధర్నాకు మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ సలీం, ఆవాజ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, 104 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.సురేష్‌కుమార్, ప్రధానకార్యదర్శి శ్రీహర్ష మద్దతు తెలిపారు. విద్యుత్ సిఐటియు యూనియన్ నాయకులు పవన్, రాంబాబు పాల్గొన్నారు.

కార్పొరేట్ల కబంధ హస్తాల్లో వ్యవసాయం

(మొదటి పేజీ తరువాయి)

కూరుకుపోతున్నారని, అప్పుల బాధ తట్టుకోలేక 4 లక్షల మంది రైతులు, కౌలురైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయమంటూ ఎన్నికలప్పుడు చెప్పిన వారు అనంతరం విస్మరిస్తున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాల వల్ల భారతదేశ వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోతుందని, ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, పాడి తదితర రైతులు పరిస్థితి దిక్కుతోచని విధంగా తయారైందని అన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులను రుణ భారం నుండి విముక్తి చేయాలని, వ్యవసాయ, సహకార, పంటల బీమా రంగంలో బహుళ జాతి కంపెనీల ప్రవేశాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ డిసెంబర్ 18, 19 తేదీల్లో వినుకొండలో సంఘం పల్నాడు జిల్లా మహాసభ ఉంటుందని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 29,30, 31 తేదీల్లో గుంటూరులో జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ సమావేశాలు జయప్రదం చేయాలన్నారు. ఈనెల 29 యడ్లపాడులో జరిగే కౌలురైతు సంఘం జిల్లా మహాసభల జయప్రదానికి రైతుసంఘం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు జి.హరిబాబు, ఇ.అప్పిరెడ్డి, బి.నాగేశ్వరావు, రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు, వై.సత్యనారాయణ, రామిరెడ్డి, పూర్ణయ్య పాల్గొన్నారు.

ఇంటి స్థలం కోసం జనం నినాదం..

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో పేదలు అనేక రకాల భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్నారని, వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలంతోపాటు ఇళ్లను నిర్మించాలన్నారు. సిపిఎం జిల్లా నాయకులు డి.శ్రీనివాస్ కుమారి

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

మాట్లాడుతూ సమస్యపై ప్రభుత్వం సత్వరం స్పందించకుంటే దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, తాడేపల్లి మండల రూరల్ కార్యదర్శి పి.కృష్ణ, మంగళగిరి మండలం రూరల్ కార్యదర్శి యు.దుర్గారావు మాట్లాడారు. నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ,

మాట్లాడుతున్న వై నేతాజీ

డి.వెంకటరెడ్డి, ఎం.బాలాజీ, వై.కమలాకర్, ఎం.చంద్రారావు, ఎస్.గణేష్, షేక్ ఎర్రబీరు, ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వర్రావు, ఆర్.వి.రాఘవయ్య, వి.దుర్గారావు, పి.గిరిజ, కె.వెంకటేశ్వరరావు, ఎన్.విజయబాబు, కె.సాంబయ్య, షేక్ గన్ను, జి.బాబువరప్రసాద్, జి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకున్నాడని ఘాతుకం

నిందితుడిపై గతంలోనే ఐదు కేసులు

ప్రజాశక్తి - తెనాలి

పట్టపగలు, నడిరోడ్డుపై దారుణ హత్య కేసులో నిందితుడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాలను స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ బి.జనార్దనరావు వెల్లడించారు. బాపట్ల జిల్లా అమృతలూరు మండలం కోడితాడిపర్రు గ్రామానికి చెందిన జూటూరి తిరుపతిరావు(58) ఈనెల 14న తెనాలి పట్టణంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. తిరుపతిరావు గ్రామంలో ఉన్న రాముల వారి గుడి పాలకవర్గంలో కీలకంగా ఉన్నాడు. గ్రామంలో చెరువుల వేలం పాటల

నిర్వహణ బాధ్యతలను నిర్వర్తిస్తుంటాడు. 15 రోజుల క్రితం జ్వరంతో బాధపడుతున్న తిరుపతిరావు, తన భార్య ఇందిరతో కలిసి పినపాడులో నివాసం ఉంటున్న కుమార్తె గండికోట దుర్గ ఇంటికి వచ్చాడు. ఈనెల 14న కూరగాయలు, టిఫిన్ తీసుకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటికి వచ్చాడు. సమీపంలో టిఫిన్ సెంటర్ వద్ద బైక్‌పై కూర్చుని ఉండగా, కోడితాడిపర్రు గ్రామానికి చెందిన గండికోట వెంకట సుబ్బారావు ద్విచక్ర వాహనంపై వచ్చి కొబ్బరి బొండాల కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి పారిపోయాడు. నిందితుడికి మృతునితో కొంతకాలంగా విభేదాలున్నాయి. నిందితుడి వ్యక్తిగత విషయాల్లోనూ తిరుపతిరావు జోక్యం చేసుకున్న కారణంగా కక్ష పెంచుకొని దారుణానికి ఒడిగట్టాడు. గతంలో నిందితుడిపై పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు, అమృతలూరు పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదయ్యాయి. మృతుని భార్య ఇందిర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కంచర్లపాలెం రోడ్డులో నిందితుడిని అరెస్టు చేశారని, కోర్టుకు హాజరు పరుస్తామని డీఎస్పీ చెప్పారు. సమావేశంలో సిఐ ఎస్.సాంబశివరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్

పేదరికంపై సెయింట్ ఆన్స్‌లో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో లిటరసీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 'పేదరికం నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం' పురస్కరించుకొని విద్యార్థులకు పేదరిక నిర్మూలనపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈపోటీలో మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెవరెండ్ డాక్టర్ సిస్టర్ టి.సంధ్య విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ ఆర్.షారోన్ రోజ్, కమిటీ కన్వీనర్ ఆర్.ఫణిరాజ్యలక్ష్మి, పి.సంధ్య, పి అనిత, జి.సరోజ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రొఫెసర్ ఇమాంబి

చలపతి కాలేజీలో జనరేటివ్ ఎఐపై శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఎఐ అనే అంశంపై శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి కెఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సాగర్ ఇమాంబి హాజరై మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత దృష్ట్యా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జనరేటివ్ ఎఐ చాలా ప్రాముఖ్యత సంతరించుకుందని చెప్పారు. జనరేటివ్ ఎఐలో ఉన్న అపారమైన అవకాశాలను ఉపయోగించుకొని సాంకేతిక సవాళ్లను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎఐపై అవగాహన పెరిగిందని, అలాగే జనరేటివ్ ఎఐని ఉపయోగించుకొని క్రియేటివ్ ఇకోసిస్టమ్‌ను భారతీయ భాషల పరంగా విస్తరింపచేయాలని, ఇందుకు తగ్గ ఎఐ మోడల్స్‌ను తయారు చేసి, విద్యార్థులు సాంకేతికతపై మంచి పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎ.బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి - తెనాలి

మహిళ మెడలో గొలుసు అపహరణ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాల ప్రకారం పట్టణంలోని రామలింగేశ్వరపేట తోట వారి వీధిలో మహిళ దుకాణాన్ని నిర్వహిస్తోంది. గురువారం రాత్రి ఆమె దుకాణం ఎదుట నిలబడి ఉండగా బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని యువకుడు మెడలోని బంగారు గొలుసును అపహరించు కెళ్లాడు. వెంటనే ఆమె విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపింది. వారు 112కి పోన్ చేసి సమాచారం ఇచ్చారు. వన్‌టౌన్ ఎస్ఐ విజయకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వేజెండ్ల విద్యార్థులు

ప్రజాశక్తి - చేబ్రోలు

అండర్ -19 గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ వాలీబాల్ జట్టు ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేజెండ్ల విద్యార్థులు చోటు సంపాదించారు. మొగల్ ఆసిఫ్, యంపరాల భవాని, షేక్ ఖాదర్ మున్నీ ఎంపికయ్యారని ప్రధాన ఉపాధ్యాయులు కొల్లి గౌరేస్వరి దేవి తెలిపారు. వీరు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, దాసరి విజయదుర్గ, మరకా రాజ్యలక్ష్మిని ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ మేనేజ్‌మెంట్, కమిటీ చైర్మన్ పఠాన్ రబియా,సభ్యులు గ్రామ పెద్దలు అభినందించారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

"నేనే మార్పు" నినాదంతో గ్లోబల్ హ్యాండ్ వాష్ దినోత్సవ సందర్భంగా నారాకోడూరు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహిం చారు. విద్యార్థులు చేతులు కడుక్కునే ఏడు దశల పద్ధతి నేర్చుకుని పరిశుభ్రత ప్రాముఖ్యత డెమో ద్వారా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు డివి. శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపా ధ్యాయులు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్లోబల్ అండ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు జి.నలిని డిబి ఎస్ఐ మేనేజర్ ప్రతినిధి బ్రహ్మం అందజేశారు. కార్యక్రమంలో డెటాల్ బనేగా స్వస్తి ఇండియా ప్రతినిధులు జి నళిని బ్రహ్మం ఉపాధ్యాయులు డివి శ్రీనివాస్ డ్రాయింగ్ మాస్టర్ ఎం జగదీష్ పి అనల కుమారీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన రోటరీ మంగళ'కరము'

ప్రజాశక్తి - మంగళగిరి

కమిషనర్ అలీమ్‌బాషాను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు
ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ ప్రతినిధులు

మంగళగిరి వీటిజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరం పేరుతో నాలుగు రోజులుగా చేపట్టిన దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా నగర కమిషనర్ అలీమ్‌బాషా హాజరై ప్రసంగించారు. జర్మనీ టెక్నాలజీతో కత్రిమ చేతులను అమర్చే మంచి కార్యక్రమం చేపట్టారన్నారు. దివ్యాంగులు తమ రోజువారి పనులు చేసుకునే విధంగా కత్రిమ చేతులు ఉన్నాయని, వారికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ 160 మంది దివ్యాంగులకు కృత్రిమ చేతులు అమర్చడం వలన వారు అందరితో కలసి పని చేసుకోగలం అనే భరోసా కలిగిం దన్నారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఈ పూర్ణచంద్, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ప్రాజెక్టు చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, రోటరీ ప్రతినిధులు అందే రేవంత్ కుమార్, మురళీ మోహనరావు, వడ్లమూడి శ్రీనివాసరావు, చనుమోలు గోపాల్, కాపరౌతు సుందరయ్య, గోలి శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ అలీమ్ బాషాను రోటరీ ప్రతినిధులు సన్మానించారు.

జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసన

ప్రజాశక్తి - దుగ్గిరాల

నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్‌పై దాడి న్యాయ వ్యవస్థ, ప్రజా స్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని ఎంఆర్పిఎస్ నాయకులు పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహశీల్దార్‌కు ఇచ్చిన అర్జీలో పేర్కొన్నారు. అంతకుముందు నల్ల బ్యాడ్జీలు ధరించి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కలకోటి నాగేశ్వరరావు నతానియేలు, ఎన్. కిరణ్ శ్యామల, కె.అరుణ భాస్కర్ బుజ్జి వీరయ్య నాగేంద్రం పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో గుంటూరు స్థాయి డివిజన్ క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వ్యవహరించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ముఖ్య అతిథిగా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.కరిముల్లా విచ్చేశారు. ఈ పోటీలలో 10 మండలాల నుండి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శుక్రవారం వాలీబాల్, యోగ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారు. ఈనెల 22వ తేదీ అండర్- 14 అండర్ -17 బాలా బాలికల విభాగంలో ఖోఖో, కబడ్డీ పోటీలుంటాయని ఫిజికల్ డైరెక్టర్ పావులూరి శరత్ బాబు తెలియపరిచారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, కార్యదర్శి సిహెచ్ కొండయ్య, వ్యామ ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కడియాల హనుమంత రావు, మరిపూడి రాంబాబు, కడియాల శివప్రసాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ పెట్టుబడితో రెట్టింపు లాభాలు ఇస్తామంటూ వచ్చే సందేశాలు నమ్మి మోసపోవద్దని ఫిరంగిపురం ఎస్సై పి.సురేష్ అన్నారు. ఐటీ విభా గం పోలీసులు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్న విషయం తెలిసిందే. దీపావళి ఆఫర్లు అంటూ పంపించే ఆన్‌లైన్ లింకులను క్లిక్ చేయ వద్దని సూచించారు. ఎవరైనా ఇలాంటి ఉచ్చులో పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

ఆటో ఢీకొని ఒకరికి గాయాలు

ప్రజాశక్తి- తాడేపల్లి

గాయపడిన వ్యక్తి

మంగళగిరి నుండి వస్తున్న ఆటో తాడేపల్లి ముగ్గురోడ్డు వద్ద రాంగ్ రూట్లో వచ్చి, విజయవాడ వైపు నుంచి వస్తున్న బైకును ఢీకొట్టింది. బైకు నడిపే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు స్పందించి అంబులెన్స్‌లో విజయవాడ ఆస్పత్రికి తరలించారు. వివ రాలు తెలియాల్సి ఉంది.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

దేవస్థానం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పట్టణంలోని సహస్రలింగేశ్వర స్వామి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం చేశారు. చైర్మన్‌గా గుంటూరు మోహన శ్రీనివాస గుప్తా , సభ్యులుగా కలపాల విజయలక్ష్మి, కత్తుల వెంకట రవికిరణ్, తిరుకోవులూరి శ్రీలక్ష్మి, యమ్. సామ్రాజ్యం, ఆదేళ్ళ వాసంతి, కె.మాధవి, సి.హెచ్. రాం బాబు, టి. అశోక్ కుమార్ , ఏలూరి చెన్నయ్య, అర్చక పూజారి ఏ.విజఆర్ కృష్ణ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలనీ, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. గుడి విశిష్టతని, పవిత్రతను కాపాడే విషయంలో నూతన పాలకవర్గం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర అర్బన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయ బాబు దేవస్థాన ఈవో గద్దె అమర్నాథ్, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

లింక్ డాక్యుమెంట్ పోయినది

నూతలపాటి సదాశివరావు S/o వెంకటరావు అను నేను తుళ్లూరు మండలం, పెదపరిమి గ్రామ నివాసితుడను. పెదపరిమి రెవెన్యూ పరిధిలోని పెదపరిమి గ్రామంలో నాకు చెందిన లింక్ డాక్యుమెంట్ నెంబర్ 516/1971 ఒరిజినల్ లింక్ దస్తావేజు పెదపరిమి నుండి తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి తిరిగి పెదపరిమి గ్రామంకు నా ద్విచక్రవాహనం పై వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయింది. దయచేసి ఎవరికైనా దొరికిన యెడల నాకు సమాచారం ఇవ్వగలరని లేదా నా ఫోన్ నంబర్ కు సంప్రదించ గలరని మనవి.

ఇట్లు
నూతలపాటి సదాశివరావు S/o వెంకటరావు
డోర్ నెం 7-198 పెదపరిమి గ్రామం,
తుళ్లూరు మండలం.
ఫోన్ నెం.8179654095

TIRUMALA ENGINEERING COLLEGE (AUTONOMOUS)

(Approved by A.I.C.T.E NEW DELHI & Affiliated to JNTU, KAKINADA)
ISO 9001:2015 Certified Institution, Accredited by NAAC & NBA
JONNALAGADDA, NARASARAOPET-522601, PALANADU (DT)
Phone No: 9248752999, 8985298550, 9133300228

NOTIFICATION FOR ADMISSION INTO B.TECH 1st YEAR CATEGORY-B-SEATS

Applications are invited from eligible candidates for admission into the following Ist B.Tech course under Category-B seats for the academic year 2025-26.

BRANCH	ECE	CSE	IT	EEE	CSE (AI & ML)	CSE (AI & DS)
INTAKE	180	600	120	30	300	60
Category-B (Non-NRI) & unfilled NRI quota seats	54	180	36	09	90	18

Interested eligible candidates can submit their application through online by login into the web-portal **https://cets.apsche.ap.gov.in** or obtained from the office of the college during working hours. The last date for submission of application along with the required documents in person is 23-10-2025. Merit selected candidates list will be displayed on 25-10-2025. The eligibility and admission will be as per Government rules.

Dr.Y.V.Narayana, Principal. Sri R.Satya Narayana, Secretary& Correspondent

IN THE HONOURABLE COURT OF THE M.A.C.T.-CUM- IVth ADDL. DISTRICT JUDGE FOR SC AND ST (POA) CASES AT VIZIANAGARAM
M.O.P. 418 /2025,

Between:
Pilla Ramu Naidu ...... Petitioner
And:
B.Bhargav and Others ... Respondents

2nd Respondent:
K.V.R.Travels, represented by its Owner Vallabhaneni Nalini resident of Door No.18/62, Narasaraoapeta, Guntur road, Palnadu- 522601., Owner of the bus bearing No.AP 39 UC 3255.

Please take notice that the above named petitioners filed the above M.V.O.P 418 /2025 against both of you and others for claiming compensation on account of injuries sustained by the petitioner in a motor vehicle accident and the matter coming for your appearance and stands posted to **14-11-2025**, on that day your personally or through your Advocate attend before the Honorable Court at **10-30 A.M.,** failing which the Honorable Court will be heard and determined in your absence exparte as per Law.

P.S.R.MURTHY
Advocate
Vizianagaram.
Cell: 94403 45113

Vizianagaram
Dt:17.10.2025

Suit Summons
IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.No.464/2024

Between:
Kantilal Vinayakia,..... Plaintiff
And
Ponnuru Rajendra Prasad.... Defendant
To,
Ponnuru Rajendra Prasad, S/o. Krishna Prasad,R/o. Door No.15-4-67, 2nd Lane, Near Manipuram Park, Israelpet, Guntur.

పై నెంబరు దావాలో, వాది తనకు రావాల్సిన ప్రామీసరీ నోటు బాకీ వసూలు కొరకు దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.18-11-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:18-11-2025

కె.ఎ.విల్సన్,
వాది తరపు అడ్వకేట్,
2/3బ్రాడీపేట, గుంటూరు.

IN THE COURT OF HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) TADEPALLIGUDEM
H.M.O.P.NO. 140/2025

Between:
Ghanta Nikhitha ...**Petitioner**
And
Alluri Gopi ...**Respondent**

Respondent: Alluri Gopi, S/o. Seetaiah, 25 years, SoftWare Engineer, D.No.2-84D, Main Road, Gogulapadu(V), Rompicherla Mandal, Guntur District (A.P), Cell No.9959146593 & +44 7818338576.

పై నెంబరు H.M.O.P. తాడేపలి సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు కేసులో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు ఉద్యేశపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం/వాదన నిమిత్తం **ది. 28-10-2025 తేదీకి** వాయిదా వేసినారు. మీరు ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

D. PRABHAKAR
DASIKA MURALI KRISHNA
Advocate,
Tadepalligudem
Cell: 94401 84345

Tadepalligudem
Dt. 17-10-2025

నిలిచిన నీటితో విద్యార్థులకు ఇబ్బందులు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రవేశ ద్వారం వద్ద నీరు నిలవటంతో విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వర్షాలకు పట్టణంలోని పిడబ్ల్యూడీ కాలనీలో వున్న గౌవర్నమెంట్ రెసిడెన్షియల్ ఇండస్టియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద గిలకల లోతు నీరు నిలిచింది. ఆ నీటిని దాటుకుంటూ పోవటానికి విద్యార్థులు అవస్థలు పడ్డారు. దీనికి తోడు కళాశాల ఆవరణలో కంప చెట్లు ఎక్కువ పెరటం వల్ల విద్యార్థులకు ఆసౌకర్యంగా ఉంటోంది. ప్రవేశ ద్వారం వద్ద నీరు పోయే విధంగా సత్వర చర్యలు చేపట్టాలని, ఆవరణలో కంప చెట్లను తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు.

కోటనెమలిపురిలో మరోసారి ఉద్రిక్తత

ప్రజాశక్తి-రాజుపాలెం

మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో రెండు పక్షాల మధ్య స్థల వివాదం ముదురుతోంది. ఇరుపక్షాలకు అధికారులు సర్దిచెప్పినా సద్దుమణగలేదు. తమను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారంటూ ఒక పక్షం స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టింది. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి రూరల్ సిఐ, రాజుపాలెం ఎస్ఐ హుటాహుటిన కోటనెమలిపురికి చేరుకొని గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. సమస్యపై నిజనిర్ధారణ కమిటీ వేసి శాంతియుతంగా పరిష్కరించాలని అంబేద్కర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అబ్రహం కోరారు.

జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్, గురజాల

జర్నలిస్టుపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, వర్కింగ్ జర్నలిస్ట యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ శుక్రవారం సత్తెనపల్లి, గురజాల ఆర్డీవో కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం సత్తెనపల్లి ఆర్డీవో జీవీ రమణకాంతరెడ్డికి, గురజాల ఆర్‌డిఒ కార్యాలయ ఏవో సుజాతకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో వి.శ్రీనివాసరావు, ఎం.లింగారెడ్డి, శ్రీనాథ్, ఖలీల్, హనుమంతరావు, బాజీ, నాగరాజు, ఎం.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సైదా, నాగేశ్వరరావు, కె.బాలకృష్ణారెడ్డి, అబ్దుల్ రహీం, అజయ్ కుమార్, రామారావు, రాజు, రత్నం, వెంకటేశ్వరరావు, పాపారావు, నారాయణరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

దేవాలయ నిధుల వినియోగంలో అక్రమాలు

హుండీకి తాళం వేస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని నరసింగపాడులో అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదు నేపథ్యంలో దేవదాయ శాఖ అధికారులు శుక్రవారం దేవస్థానం ఆఫీసుకు, హుండీకు తాళాలు వేశారు. దేవదాయ శాఖ ఈవో సురేష్ మాట్లాడుతూ దేవస్థానం భూమిలో నుంచి హెచ్‌పి గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో రూ.14 లక్షల నష్టపరిహారం దేవస్థాన కమిటీకి అకౌంట్లో జమ చేశారని, ఆలయ ధర్మకర్త, అర్చకుల అనుమతి లేకుండా కమిటీ వారు ఆ డబ్బును ఖర్చు చేశారని చెప్పారు. దీనిపై సీఎంఒకు ఫిర్యాదు చేయడంతో పల్నాడు కలెక్టర్ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ లీలావతి ఆధ్వర్యంలో విచారణ చేపట్టామన్నారు. అవకతవకలు జరిగినట్లు గుర్తించి తాళాలేశామన్నారు. దేవస్థానంలో పూజా కార్యక్రమాలకు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌కు ఈ విషయం తెలియజేస్తే స్పందించలేదన్నారు. రానున్న కార్తీక మాసంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామని దేవాదాయ శాఖ ఈవో సురేష్ తెలిపారు.

యూరియా కొరతపై సమాధానం కొరత

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి తుర్లపాటి చౌదయ్య

ప్రజాశక్తి-ఈపూరు

రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారని, పంటలను కాపాడుకునేందుకు బ్లాక్ మార్కెట్లో రూ.450 చెల్లించి కొనుగోలు చేస్తున్నారని జెడ్‌పిటిసి తుర్లపాటి చౌదయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపిపి ఈదర రాధిక అధ్యక్షత వహించారు. ఎరువుల సమస్యపై వివరణ ఇచ్చేందుకు సంబంధిత వ్యవసాయాధికారులు సమావేశంలో లేకపోవడంతో జెడ్‌పిటిసి అసహనం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ ఎ.ఉమాదేవి మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాల లక్ష్యంగా గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య పనులు చేపడుతున్నామన్నారు. ఏపీవో పుష్పరాజు మాట్లాడుతూ 2024-25కు సంబంధించి ఉపాధి హామీ కింద 2.80 లక్షల పనిదినాలకు 1.50 లక్షల పనిదినాలు జరిగాయన్నారు. జాబ్ కార్డులున్నవారు ఇకపైనా చేయించుకోవాలని కోరారు. 2026-27 పనులకు గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ అధికారులు పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. ఎంఇఒ జఫ్రుల్లా ఖాన్ మాట్లాడుతూ మానవ వనరుల కేంద్రం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాన్నారు. ఇంటి స్థలం ప్రభుత్వం మూడు సెంట్లు మంజూరు చేస్తుందని అవసరమైన వారు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని ఆర్ఐ రామారావు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు తరచూ చోరీలకు గురవుతున్నాయని రైతులు కొత్త వ్యక్తులపై నిఘా ఉంచాలని ఎఇ ఎస్.గాంధీబాబు సూచించారు. శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. పీఎం సూర్య ఘర్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి గోలి భాగ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణ ,పిఆర్ ఏఈ హరినాథ్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సంగం డెయిరీని సందర్శించిన కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 2 రోజుల పాటు గుంటూరు జిల్లా వడ్లమూడి సంగం డెయిరీని సందర్శించారు. పాల సేకరణ, శుద్ధి, పాశ్చరైజేషన్, ప్యాకేజింగ్ వరకు జరిగే మొత్తం ప్రాసెసింగ్ విధానాలను ప్రత్యక్షంగా వీక్షించారు. పంచదార, పెరుగు, వెన్న, నెయ్యి, ఐస్క్రీమ్ తయారీ ప్రక్రియలపై డెయిరీ సాంకేతిక నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

తనఖా పెట్టిన బంగారం స్థానంలో నకిలీ బంగారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

రుణాల కోసం తాము తనఖా పెట్టిన బంగారం స్థానంలో నకిలీ బంగారం ఉంచి మోసం చేశారని ఈ విషయంలో కోర్టు ఆదేశాలనూ విస్మరించి తమకు అన్యాయం చేస్తున్నారని యడ్లపాడుకు చెందిన పలువురు స్థానిక బ్యాంకుపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్, మరికొందరు సిబ్బంది కలిసి చేసిన మోసానికి బ్యాంకు మేనేజ్‌మెంట్ తమను వేధిస్తోందన్నారు. దీంతో సదరు బ్యాంకు అధికారులకు ఎమ్మెల్యే ఫోన్ చేసి మాట్లాడారు. రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కరించాలని చెప్పారు. పట్టణంలోని 12, 13 వార్డుల పరిధిలో ఆర్‌సిఎం చర్చి ఎదుట ఉన్న హిందూ, క్రైస్తవ శ్మశానాన్ని ఆక్రమించి, నిర్మాణాలు చేపట్టారని మాజీ కౌన్సిలర్ షేక్ కాలేషావలిపై టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఫిర్యాదు రాగా మొత్తం రీసర్వే చేసి బాధితులకు న్యాయం చేయాలని తహశీల్దార్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. 15 ఏళ్ల తమ కుమారుడు 3 నెలల క్రితం అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని దంపతులు చెప్పగా దీనిపైనా పరిశీలించాలని పోలీసులకు ఎమ్మెల్యే సూచించారు. త్వరలో నియోజకవర్గస్థాయి రెవెన్యూ సమీక్ష నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

సాగర్‌లో నేడు, రేపు గవర్నర్ పర్యటన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ శని, ఆదివారాల్లో కుటుంబ సమేతంగా నాగార్జున సాగర్‌ను సందర్శించనున్నారు. శనివారం హిల్ కాలనీలోని విజయ్ విహార్లో బస చేసి 19న లాంచ్‌లో నాగార్జున కొండలోని బౌద్ధ స్తూపాలు, మాచర్ల మండలం విజయపురి సౌత్ లాంచ్ స్టేషన్, అనుపు ప్రాంతాలను సందర్శిస్తారు. అనంతరం ఎత్తిపోతల జలపాతం సందర్శించి తిరుగు ప్రయాణం అవుతారు. గవర్నర్ పర్యటనకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

విధుల్లోకి నూతన తహశీల్దార్

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల నూతన తహశీల్దార్‌గా ఏపూరి వెంకట బాబు కుటుంబరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

హాస్టళ్లలో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని హాస్టళ్లను ఎంపిడిఒ శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. టాయిలెట్స్, వంటశాలలు, ఇతర గదులను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఆయన వెంట ఈవోపీఆర్‌డి బాబూలాల్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్‌రెడ్డి, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది మంగయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులోని కస్తూరిబా గాంధీ, ఏపీ మోడల్ స్కూల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిడిఒ జి.రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎంఇఒ-1, 2 జి.కృష్ణ, ఎం.గణేష్ తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన మెనూ, నీటి ప్లాంటును పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. ఇదిలా ఉండగా కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సిపిఆర్‌పై వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ పలు అంశాలను వివరించారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని మద్యం దుకాణం వద్ద గురువారం రాత్రి జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తు నిమిత్తం ఘటనా స్థలిని నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు శుక్రవారం సందర్శించారు. సాక్షులతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు.

ఎపి హంస అసోసియేషన్ జిల్లా కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (హంస) జిల్లా నూతన కార్యాలయం భవనం శుక్రవారం ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి, డిఐఒ డాక్టర్ శ్రావణ్ బాబు హాజరై ఆవిష్కరించారు. అసోసియేషన్ లోగోను రాష్ట్ర ట్రెజరర్ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డిఎంహెచ్ఒ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలోని ప్రతి ఉద్యోగి తమ కుటుంబంలోని వంటి వారని, వారికి ఎలాంటి సమస్య వచ్చినా ఎల్లప్పుడూ సహాయం చేస్తానని చెప్పారు. ఎపి హంస జిల్లా అధ్యక్షులు బి.నాగవర్ధన్ మాట్లాడుతూ అడిగిన వెంటనే అసోసియేషన్ కార్యాలయానికి భవనం కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో గుర్తింపు ఉన్న ఏకైక సంఘం ఏపీ హంస మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్క కేడర్ ఉద్యోగి ఈ అసోసియేషన్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ఉద్యోగులకు అసోసియేషన్ ఎప్పుడూ బాసటగా ఉంటుందన్నారు. అనంతరం డిఎంహెచ్ఒ విజయలక్ష్మిని, డిఐఒ శ్రావణ్‌బాబును అసోసియేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రాజ్యలక్ష్మి, ట్రెజరర్ వెంకటప్పయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎండి.షరీఫ్, రవి, సిటీ ప్రెసిడెంట్ నరేంద్రబాబు, ఆశాలత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ విజయలక్ష్మీ

విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్య అనేది కేవలం జ్ఞానసంపాదనకే పరిమితం కాకుండా, విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సీ హానరరీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్‌రెడ్డి అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సీ ఆర్థిక సౌజన్యంతో స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'కల్టివేటింగ్ ఎథికల్ బిజినెస్ లీడర్స్' అనే అంశంపై రెండ్రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సదస్సును శుక్రవారం ప్రారంభించారు. 'ఎంబెడింగ్ ది సినర్జిటిక్ విజన్ ఆఫ్ ఎస్‌డీజీఎస్ అండ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఇన్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ అలైన్డ్ విత్ ఎన్ఈపీ 2020' అనే ఇతివత్తంతో నిర్వహిస్తున్నారు. ప్రొఫెసర్ బి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి యువత వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్నప్పుడు సామాజిక బాధ్యతతో కూడిన నైతిక విలువలే వారికి మార్గదర్శకాలు కావాలని సూచించారు. ఆధునిక మేనేజ్‌మెంట్ విద్యలో భారతీయ విలువలు, సాంప్రదాయ జ్ఞానం, నైతిక దృక్పథం, సుస్థిరతలను సమన్వయ పరచాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీడీన్ ప్రొఫెసర్ ఏ.సూర్యనారాయణ ప్రొఫెసర్ యార్లగడ్డ శ్రీనివాసులు, ఐఐటీ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎం.పి.గణేష్, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంవి.రావు పాల్గొన్నారు.

సెమినార్‌లో పాల్గొన్న అతిధులు

నిర్దిష్ట ప్రణాళిక, లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలు

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి మనోహర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పాఠశాల దశలో విద్యార్థులు నిర్దిష్టమైన ప్రణాళిక, లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక కొత్తపేట రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో జాస్ అలుకాస్ సంస్థ నిర్వహించిన వితరణ కార్యక్రమంలో మంత్రి మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జాస్ అలుకాస్ జ్యుయాలరీ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) ద్వారా పురపాలికలో పాఠశాలలకు, ఉపాధ్యాయులకు అవసరమైన మౌలిక సామాగ్రి అందించడం శుభపరిణామం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుదలకు రూ 12 లక్షల నిధులను చెక్కుల రూపంలో పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. పాఠశాల దశలో విద్యార్థులు నిర్దిష్టమైన ప్రణాళిక, లక్ష్యం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మనోహర్ తెలిపారు. సంస్థ సగటు నికర లాభాలలో వచ్చిన సిఎస్ఆర్ నిధులను విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, క్రీడాభివృద్ధి లాంటి కార్యకలాపాల కోసం వెచ్చిస్తున్న జాస్ అలుకాస్ యాజమాన్యాన్ని అభినందించారు. జాస్ అలుకాస్ సంస్థ ప్రతినిధిలు ఎస్.కె.బాబు, కె.వి.వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 65 శాఖలు విరాజిల్లుతున్న తమ సంస్థ 100 శాఖలను స్థాపించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పలురకాల మోడళ్లు, నాణ్యమైన పసిడిని విక్రయించడం ద్వారా వినియోగదారుల మన్ననలు పొందుతున్నామన్నారు. సంస్థ యాజమాన్యం ఆదేశాలతో సిఎస్ఆర్ నిధులను పలు సామాజిక, సేవ కార్యక్రమాలకు వెచ్చిస్తున్నామన్నారు. తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఎంఈవోలు ఎం.లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబు, పాఠశాల ప్రధాన ఉపధ్యాయని కె.భారతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఆరు పాఠశాలలకు కేటాయించిన చెక్కులను ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, జాస్ అలుకాస్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన సభ్యులకు సత్కారం

ఎపి ఎన్జీజీవోస్ అమరావతి యూనిట్ అధ్యక్షునిగా బెజ్జం అశోక్

ప్రజాశక్తి - తాడికొండ

ఎపి ఎన్జీజీవో అసోసియేషన్ అమరావతి యూనిట్ అధ్యక్షునిగా బెజ్జం అశోక్ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక రూరల్ హెల్త్ సెంటర్లో తాడికొండ, తుళ్లూరు, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాలకు కలిపి ఎపి ఎన్జీజీవో అసోసియేషన్ అమరావతి తాలూకా యూనిట్ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారి బి. కృష్ణకిషోర్, సహాయ ఎన్నికల అధికారి కె.శేషగిరి రాజు నామినేషన్‌లు స్వీకరించారు. 16 మంది సభ్యుల కార్యవర్గానికి 16 మంది మాత్రమే నామినేషన్ వేశారు. ఒక పోస్టుకు ఒక నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అమరావతి యూనిట్ అధ్యక్షునిగా బి.అశోక్ కుమార్, సహ అధ్యక్షునిగా కె.రవిబాబు, ఉపాధ్యక్షులుగా షేక్ సుభాని, ఎ.లలితకుమారి, ఈ.చంద్రబాబు, పి.మల్లికార్జునరావు, మహిళా ఉపాధ్యక్షులుగా సిహెచ్.శారదాదేవి, కార్యదర్శిగా షేక్ అబ్దుల్ కరీం, కార్య నిర్వాహక కార్యదర్శిగా డాక్టర్ డి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా వి.రామాంజనేయులు, డి.అరుణకుమార్, బి.రాంబాబు, పి.అంకమ్మరావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎం.నాగమణి, కోశాధికారిగా ఎ.పూర్ణయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్.ఏసునాధరావు ఎన్నికయ్యారు. పరిశీలకులుగా కె.విజయ్ బాబు వ్యవహరించారు. అనంతరం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్‌షరీఫ్, హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు నాయక్, వెంకటరెడ్డి, సత్తెనపల్లి యూనిట్ అధ్యక్షులు మణిరావు, అమరావతి యూనిట్ మాజీ అధ్యక్షులు రావు నాగేశ్వరరావు, పలువురు ఉద్యోగులు హాజరై ఎన్నికైన సభ్యులను అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న హరిబాబు

నిమ్మ కౌలు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన నిమ్మ కౌలు రైతులను ఆదుకోవాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు అన్నారు. మండలంలోని చిలువూరు గ్రామంలో శుక్రవారం కౌలు రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు పూత, పింద రాలిపోయాయని, కొన్నిచోట్ల తోటలలో నీరు బయటకు వెళ్లకుండా నిల్వ ఉన్నదని అందువలన నిమ్మ తోటలు దెబ్బ తినే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎక్కువ మొత్తంలో కౌలు పెట్టుబడి అయ్యాయని, ప్రభుత్వం కౌలు రైతులను వెంటనే ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, షేక్ కరీముల్లా ఎం.అంజయ్య, ఇస్మాయిల్ ఖాన్, ప్రభాకర్ రావు, ప్రేమానందం, బుజ్జి, నాగుల్ ఖాన్, సుభాని, రఫీ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - గుంటూరు

అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పాత గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన అంగన్‌వాడీ యూనియన్ సమావేశంలో రమణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా అంగన్వాడీలకు ఇచ్చిన ఏఒక్క సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. అంగన్‌వాడీలకు భారంగా ఉన్న యాప్‌లను రద్దు చేస్తామని చెప్పిన కూటమి నాయకుడు అధికారంలోకి వచ్చిన తర్వాత భారంగా ఉన్న యాప్‌ను రద్దు చేయకపోగా కొత్త యాప్‌లతో మరింత భారాన్ని రుద్దుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని, టీఏ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులని చెబుతున్న రాష్ట్రప్రభుత్వం పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్లకు కరెంట్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చట్టం ప్రకారం రూ.200 యూనిట్లలోపు వాడే వారందరికీ ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నా, అంగన్వాడీలకు మాత్రం అమలు చేయట్లేదన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, జిల్లాలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి ఏవియన్ కుమారి, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు రత్నమంజుల, ప్రేమలత, అస్మిత్తారా, శివలీల, శివపార్వతి, షాహిదా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎ.వి.ఎన్.కుమారం

నినాదాలు చేస్తున్న కార్మికులు

318వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 318వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్, కె.ఆదినారాయణ, షేక్ సుభాని, సిహెచ్.పిచ్చయ్య, అంకయ్య ప్రారంభించారు. దీక్షలలో మహిళలు కొండా ఏడుకొండలు, మల్లె శివకుమారి, వేము రిబ్కా, కె.అంకమ్మ, దర్శినాగమల్లీశ్వరిలు కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ తమకు రావాల్సిన నష్టపరిహారం కోసం ఫ్యాక్టరీ స్థలం ఎదురుగా వున్న యూనియన్ కార్యాలయం వద్ద టెంట్‌లో దీక్షలకు వస్తున్న కార్మిక కుటుంబాలకు మద్దత్తు తెలుపుతున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, యహెూషువ, వై.సాంబశివరావు, ఎం.గురవయ్య, పి.సాంబశివరావు, వి.వెంకటేశ్వరరావు, బి.ఏసోబు, సూర్యప్రకాష్, శారమ్మ, వై.రమాదేవి పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యంకు సన్మానం

కృత్రిమ మేధస్సుపై సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

"సమాజ ప్రయోజనాల కోసం కృత్రిమ మేధస్సు, కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌లో సాంకేతిక పురోగతులు" అనే అంశంపై ఎఎన్‌యు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రధాన వక్తగా ప్రొఫెసర్ ఎస్.ఆర్. సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ & సీఈఓ, ఎక్సిలెన్స్, సాన్ డియాగో అమెరికా హాజరయ్యారు. ప్రొఫెసర్ సుబ్రహ్మణ్య మాట్లాడుతూ ప్రస్తుతం కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతను వివరించారు. నేటి రోజుల్లో ప్రతి వృత్తి రంగం కూడా ఏఐ ఆధారిత సాంకేతికతలపై ఆధారపడి ఉందని, భవిష్యత్ ఉద్యోగాలు అన్ని ఈ సాంకేతికతలను అర్థం చేసుకునే నైపుణ్యాలపై ఆధారపడతాయని ఆయన చెప్పారు. విద్యార్థులు ఏఐ, డేటా సైన్స్ మరియు కంప్యూటింగ్ వంటి రంగాలలో పునాది జ్ఞానం సాధించి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం కూడా సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తున్న సాంకేతిక అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి అని సూచించారు. బహుముఖ ఆలోచనా శక్తి, సృజనాత్మకత అనేవి భవిష్యత్ ఇంజనీర్లకు అత్యంత అవసరమని ప్రొఫెసర్ సుబ్రహ్మణ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లింగరాజు, డాక్టర్ డి.బి. రత్నాకర్ మాట్లాడారు. కార్యక్రమానికి డాక్టర్ ఎం.గోపీకృ, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ తౌసీఫ్ అహ్మద్ హాజరయ్యారు. 1500 మంది విద్యార్థులు హాజరయ్యారు. కృత్రిమ మేధస్సు భవిష్యత్‌పై విలువైన జ్ఞానం పొందారు. కార్యక్రమం చివర్లో ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థులు మరియు అధ్యాపకులు సాంకేతిక ఆవిష్కరణల ద్వారా సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

వర్కుషాపులో పాల్గొన్న విద్యార్థినులు

రోబోటిక్స్‌తో మెరుగైన అవకాశాలు

దాసరి నరేంద్ర

ప్రజాశక్తి - గురజాల

రోబోటిక్స్ కోర్సులను నేర్చుకోవటం ద్వారా భవిష్యత్తులో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందొచ్చునని రోబోటిక్స్ ఎస్ఆర్ఎంయు ప్రయివేటు లిమిటెడ్ అధినేత దాసరి నరేంద్ర అన్నారు. పల్నాడు జిల్లా గురజాలలోని శివానీ విద్యానికేతన్‌లో 'రోబోటిక్స్ కోర్సులు–నేర్చుకునే పద్ధతులు–ఉపాధి అవకాశాలు' అనే అంశంపై జరిగిన వర్కుషాపులో ఆయన మాట్లాడారు. రోబోటిక్స్ స్టడీతో విద్యార్థుల కెరీర్‌కు ఏమాత్రం ఢోకా ఉండదన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా మారుతున్న నేటి రోజుల్లో యంత్రాలు, రోబోలకు డిమాండ్ పెరుగుతోందని వివరించారు. పరిశ్రమలు ఆటోమేషన్, స్మార్ట్ టెక్నాలజీపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని గుర్తుచేశారు. క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అధునాతన టెక్నాలజీ మన రాష్ట్రానికి కూడా అందుబాటులోకి రానుందన్నారు. రోబోటిక్స్ నేర్చుకోవడానికి ఎస్ఆర్ఎంయు అనేక అద్భుతమైన అవకాశాలను అందిస్తోందన్నారు. ఫౌండేషన్ కోర్సు ద్వారా ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసాన్ని కవర్ చేస్తుందని వివరించారు. శివానీ విద్యానికేతన్ డైరెక్టర్ ఆర్.రవి మాట్లాడుతూ విద్యార్థులకు స్మార్ట్ తయారీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స, డేటా అనలిటిక్స్ అంశాల్లో నరేంద్ర ఇచ్చిన శిక్షణ ద్వారా మంచి పరిణితి సాధించారన్నారు. చిన్ని రోబోలను నిర్మించటానికి విద్యార్థులు ఉత్సాహాన్ని చూపించారు. ఆటోమేషన్ సిస్టమ్స్, మెషిన్ ప్రోగ్రామింగ్‌పై తమకు అవగాహన వచ్చిందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబాలకు జీవి ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 మాసాలలో వినుకొండ నియోజకవర్గం లోని 1147 మందికి 7 కోట్ల 90 లక్షల 52, వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దస్తగిరి షకీలా, ఐ డి సి. పెమ్మసాని నాగేశ్వరరావు, యార్డ్ చైర్మన్లు మురళికృష్ణ యాదవ్, గోవింద నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, నర్రా కిషోర్ పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

జడ్‌పి పాఠశాలలో ఆటలపోటీలు

ప్రజాశక్తి - యడ్లపాడు

అంతర్జాతీయ బాలికా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని లింగారావుపాలెం జడ్‌పి పాఠశాల విద్యార్థినులకు ఆటల పోటీలను అంగన్వాడీలు, ఐటిసి ఆసిస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, గ్లాస్ కౌంటింగ్ పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడుస్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం కె.వెంకటరామిరెడ్డి, ఎన్.తాండవకృష్ణ, ఎన్.శివరామకృష్ణ, పి.మేరిశౌరి, అంగన్వాడీలు టి.పున్నమ్మ, బి.అనురాధ, టి.సుధారాణి, పిఇటి, ఆసిస్ట్ సభ్యులు పోటీలను పర్యవేక్షించారు.

జస్టిస్ గవాయిపై దాడిని నిరసిస్తూ ర్యాలీలు, ధర్నా

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజాశక్తి - రొంపిచర్ల

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై దాడికి నిరసనగా శుక్రవారం ఎంఆర్పీయస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రొంపిచర్లలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక చెరువు కట్ట సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం తహశీల్దార్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎంఆర్పీయస్ మండల ఇన్‌ఛార్జ్ మక్కెన పుట్టయ్య మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కొందరు దుండగులు దాడి చేయడం దారుణమని అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహ శీల్దార్ బి.నిర్మలకు వినతిపత్రం అందజేశారు. ఎంఆర్పీ యస్ మండల కో–ఇన్‌ఛార్జ్ కొమ్ము ప్రకాష్, మండల నాయ కులు పోలెపోగు రాములు, కొత్తపల్లి జయరావు, బుట్టి అచ్చయ్య, బందెల జేమ్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోశాధికారి కంచర్ల జాన్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ ఎన్.ధనలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తిపై దాడి చేయటం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. ఎన్. యేసోబు, జి. కోటేశ్వరరావు, జోజిబాబు, టి.చిట్టిబాబు, జి.రాజేష్, కె.యెషయా, కె.అమర్, టి.ఆనంద్, సాగర్, ఎం.నాగరాజు, కిరణ్, నవీన్, నాగరాజు ఆదిత్య, జస్వంత్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

జస్టిస్ గవాయ్‌పై దాడి హేయమైన చర్య అని, దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల దానియేలు మాదిగ, మాచర్ల రూబెన్ మాదిగ అన్నారు. గవాయ్‌పై దాడికి వ్యతిరేకంగా మాచర్ల పట్టణ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం నిరసన ర్యాలీ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు మరియు బాబు, ఊరే మార్కు, మాదిగ స్టూడెంట్ లీడర్ హరీష్, రమేష్, శివ పవన్, సందీప్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి–పల్నాడు జిల్లా

జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేశారు. అనంతరం రెవిన్యూ ఇన్ స్పెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఎంఆర్పిఎస్ చిరుగూరి నాగరాజు మాదిగ, ఎంఎస్పి నరసరావుపేట నియోజక వర్గం ఇన్చార్జి, పల్నాడు జిల్లా అధ్యక్షులు కనుమూరి కోటేశ్వరావు మాదిగ మాట్లాడుతూ దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై సుమోటుగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనీ, సామాజిక న్యాయ దృక్పథం కల్గిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తులతో కమిటీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎంఎస్పి నాయకులు కె.చరణ్ మాదిగ, ఉట్టి మహేంద్ర మాదిగ, ఎస్.కె. హాజున్, కె.సంపత్ మాదిగ, అన్నం హర్ష మాదిగ, కిట్టు రజిక, మాదిగ ఉపకుల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు హాజరై వారి సమస్యలను విన్నవించుకున్నారు.వినుకొండ పట్టణంతోపాటు గ్రామాల్లో సిసి రోడ్లు, విద్యుత్తు డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పోలీసుల వల్ల తమకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తోపుడు బండ్ల వ్యాపారులు విన్నవించారు. టౌన్‌సిఐతో మాట్లాడిన అనంతరం ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకుండా వ్యాపారం చేసుకోవాలని, తోపుడు బండ్లు లేని వారు ఉంటే శివశక్తి ఫౌండేషన్ నుండి బండ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

కృష్ణవేణిలో వేదిక్ మాథ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి–పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ కళాశాలలో శుక్రవారం వేదిక్ మాథ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ వేదిక్ గురు ఆర్.వెంకట వీర ప్రసాద్, విద్యార్థులకు 20టేబుల్స్, స్క్వేర్స్, క్యూబ్స్, క్యాలెండర్ సామర్థ్యాలపై అవగాహన కల్పించారు. కళాశాల ఇంచార్జ్ సర్దార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మంజుల ఆంజనేయులు మృతి

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో సంతగుడిపాడు గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకులు, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు మంజుల ఆంజనేయులు (53) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కుమారుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య సందర్శించారు. మృతదేహంపై టిడిపి జెండా కప్పి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ మండలంలో, గ్రామంలో టిడిపి అభివృద్ధికి ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కష్టకాలంలో టిడిపికి అండగా ఉండి, కార్యకర్తలకు మనోధైర్యాన్నిచ్చి ఎంతో సేవ చేశారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు పల్లెల నాగిరెడ్డి, కార్యదర్శి గాడిపర్తి సురేష్, మాజీ ఎంపిపి మొండితోక రామారావు, టిడిపి నియోజకవర్గ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, టిడిపి మండల నాయకులు పులుకూరి జగ్గయ్య, వడ్లమూడి శివరామ య్య, పోతిరెడ్డి అంజి రెడ్డి, సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్య నారాయణరాజు, సిపిఐ మండల నాయకులు పిడెం హుస్సేన్, రైతు సంఘం మండల నాయకులు డి. బ్రహ్మారెడ్డి ఉన్నారు.

నివాళి అర్పిస్తున్న చదలవాడ ఆదిత్య (ఇన్‌సెట్‌లో) మంజుల ఆంజనేయులు

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కన్నా క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలు. సమస్యల తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దుకాణాల ఏర్పాటుకు స్థలం పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో దీపావళి టపాసుల తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు స్థలాన్ని అధికారుల బృందం శుక్రవారం పరిశీలించారు. స్టేషన్ రోడ్డులోని కన్నా లక్ష్మీనారాయణ క్రీడా మైదానంలో షాపులు ఏర్పాటుకు సత్తెనపల్లి ఆర్డీవో జి రమణకాంత రెడ్డి, తహశీల్దార్ కె.ఎస్. చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఆనందబాబు, పట్టణ సీఐ మల్లేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది స్థలాన్ని పరిశీలించారు.

విక్రయదారులకు లైసెన్సు తప్పనిసరి

ప్రజాశక్తి - నకరికల్లు

దీపావళి మందులు అమ్మేవారు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని తహశీల్దార్ కట్టెకోట పుల్లారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లైసెన్సులు తీసుకోకుండా దీపావళి మందుల విక్రయాలు జరిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. లైసెన్స్ కావలసినవారు సత్తెనపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారికి అర్జీ అంద జేయాలని తెలిపారు. లైసెన్స్ పొందిన రిటైల్ వ్యాపారస్తులకు తహశీల్దార్, సీఐ, ఫైర్ డిపార్టుమెంట్, పంచాయితీ వారు స్థలం కేటాయిస్తారని పుల్లారావు తెలిపారు.

ప్రజాశక్తి - రెంటచింతల

దీపావళిని పురస్కరించుకుని టపాసుల దుకాణాల ఏర్పాటుకు తప్పనిసరిగా రెవెన్యూ, అగ్నిమాపక, పోలీసు శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సీహెచ్ నాగార్జున తెలిపారు. అనుమతులు తీసుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. టపాసుల దుకాణాలను ఊరికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ కోరారు.

జాన్ డేవిడ్ 99వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి–చిలకలూరిపేట

జాన్ డేవిడ్ 99వ జయంతి సంస్మరణవేడుకలు స్థానిక ఏఎంజిలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ఏఎంజి డైరెక్టర్ అరుణ కుమార్ మహంత మాట్లాడుతూ జాన్‌డేవిడ్ అంటే రాష్ట్రంలో, దేశంలో తెలియని వారెవరు లేరన్నారు. లక్షల మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య, భోజన, హాస్టల్ వసతి సదుపాయాలను అందించి లక్షలాది మందికి జీవితాలను వెలుగులోకి తెచ్చిన వ్యక్తి అన్నారు. చిలకలూరిపేటలో ప్రజలకు రోజూ శుద్ధమైన మంచినీరు అందుతుందంటే అది జాన్‌డేవిడ్ చేసిన కృషి అని తెలిపారు. ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన ఆయన నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కంటేపూడి వద్ద గుర్తు తెలియని వృద్ధుడు మతి చెందాడు. కండపూడి బస్టాప్‌లో గుర్తు తెలియని 60 సంవత్సరాల వృద్ధుని మృతదేహాన్ని కనుగొన్న గ్రామస్తులు సత్తెనపల్లి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆచూకీ తెలిసినవారు సత్తెనపల్లి రూరల్ సీఐ సెల్ నెంబర్ 9440796231, 9490571949కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.



కార్యదర్శి స్వర్ణలతాదేవిని సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు

కార్యదర్శి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని రేపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి జి.స్వర్ణలతాదేవి సేవలు ప్రశంసనీయమని గ్రామ సర్పంచి చిట్టా అంజని, గొల్లపాలెం గ్రామ సర్పంచి దాసరి మెల్కియా కొనియాడారు. ఆమె ఉద్యోగోన్నతిపై ప్రకాశం జిల్లా వెళుతున్న సందర్భంగా శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వర్ణలతాదేవిని సర్పంచులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గొల్లపాలెం సెక్రెటరీ, రేపూడి గ్రామ సచివాలయ, పంచాయితీ సిబ్బంది గాయత్రి, లక్ష్మీ తిరుపతమ్మ, లలిత, ఫాతిమా, పెరికల రాజు, నాగేశ్వర రావు, ఇస్మాయిల్ తదితరులు సన్మాన సభలో పాల్గొన్నారు.

60 అడుగుల విస్తరణ ఆపాలి

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక తెనాలి రోడ్డులోని కొత్త రామాలయం వద్ద నుండి మిద్దె సెంటర్‌లోని శ్రీ బాలగణపతి స్వామి వారి ఆలయం వరకు చేపట్టిన 60 అడుగుల రోడ్డు విస్తరణను ఆపాలని చేనేత వ్యాపారులు, నివాసులు, అద్దెదారులు, కార్మికులు మిద్దె సెంటర్‌లోని బాలగణపతికి స్వామి వారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెనాలి రోడ్డు విస్తరణ వల్ల జీవనోపాధి కోల్పోయే వారిని, నిరాశ్రయులయ్యే వారిని కాపాడాలని కోరారు. సంఘం కో-కన్వీనర్ పణిదపు వీరాస్వామి మాట్లాడుతూ తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, సహకరిస్తామని తెలిపారు. అభివృద్ధిలో మమ్మల్ని భాగస్వాములను చేయాలని కోరారు. 60 అడుగులుగా రోడ్డు విస్తరణ చేసినట్లయితే వందలాది కుటుంబాలవారు తమ జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడతారని, చాలా మంది పూర్తిగా నిరాశ్రయులు అవుతారని, చేనేత పరిశ్రమకు అనుబంధంగా ఉన్న చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. మంగళగిరి శాసనసభ్యులు, మంత్రి నారా లోకేష్ పెద్ద మనసుతో ఆలోచించి ఈ రోడ్డుకు ఇరువైపులా జీవనం సాగిస్తున్న చేనేత వ్యాపారులు, కార్మికులు, చిరువ్యాపారస్తులు ఉపాధి కోల్పోకుండా నిరాశ్రయులు కాకుండా మానవీయ కోణంలో ఆలోచించి, నిర్ణయం తీసుకొని, అభివృద్ధి చేయాలని తెనాలిరోడ్డు చేనేత వ్యాపారులు నిర్వాసితులు, చిరు వ్యాపారులు, కార్మికులు, అద్దెదారులు కోరారు.

తెలంగాణ బంద్‌కు మద్దతు

ప్రజాశక్తి - మంగళగిరి

శనివారం జరిగే తెలంగాణ బంద్‌కు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం మద్దతు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో కూడా అన్ని జిల్లా కేంద్రాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు శుక్రవారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్ట బద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తుందని తెలిపారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక అశోక హైస్కూల్లో ఆదివారం పెదనందిపాడు రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, సాయిమందిర్ వారి సహకారంతో 28వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నం శ్రీనివాసరావు, పోపూరి నాగేశ్వరరావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షల నిమిత్తం క్యాంపుకు వచ్చే వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు. ఆపరేషన్ కొరకు ఎంపిక చేసిన వారిని శంకర్ కంటి ఆసుపత్రి వద్దకు బస్సులలో తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించు తిరిగి క్యాంపు జరిగిన ప్రదేశంలో తామే దింపుతామని తెలియజేశారు. పెదనందిపాడు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

అరవిందలో ఎకో ఫ్రెండ్లీ దివాళిపై అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చడం వలన గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరిగి పర్యావరణంపై, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని, కాలుష్యాన్ని నివారించేందుకు ఎకో ఫ్రెండ్లీ దివాళి నిర్వహించుకోవాలని అడిషనల్ కమిషనర్ శంకుతల తెలిపారు. శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద స్కూల్లో విద్యార్థులకు ఎకో ఫ్రెండ్లీ దివాళిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కమిషనర్ శకుంతల మాట్లాడుతూ కాలుష్యం ఏ విధంగా ప్రజలపై ప్రభావం చూపుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణహితంగా దీపావళి జరుపుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్స్ వేశారు. ఈ కార్యక్రమంలో అరవింద స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తాడేపల్లి మున్సిపల్ సచివాలయ సిబ్బంది, ఐఇసి కోఆర్డినేటర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అడిషనల్ కమిషనర్

సలాం హోటల్ సెంటర్‌లో ఫ్రైడే.. డ్రై డే

ఫ్రైడే.. డ్రై డేలో పాల్గొన్న సిబ్బంది

ప్రజాశక్తి- తాడేపల్లి

దోమలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా స్థానిక సలాం సెంటర్‌లో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సలాం సెంటర్ ఏరియాలో గృహాలను హెల్త్ అసిస్టెంట్ జయరాజు, వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించారు. ప్రతి ఒక్కరు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులు రాకుండా ఉండేందుకు దోమలు వృద్ధి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తొట్టు, వాటర్ డ్రమ్ము, ఇతరత్ర నీటితో ఉన్న పాత్రలను ప్రతివారం తప్పనిసరిగా ఖాళీ చేసి ఒక్క పూట ఆరబెట్టుకొని మాత్రమే నీటిని నింపుకోవాలి అని కోరారు. అనంతరం స్థానిక కళ్ళం వెంకట రెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధులు, నీటి ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. మిడ్ డే మీల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు భీమిరెడ్డి తాతి రెడ్డి, ఏఎన్ఎం శాంత కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ సేవలు స్ఫూర్తిదాయకం : డాక్టర్ అనూష

ప్రజాశక్తి - మంగళగిరి

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమని ఇందిరానగర్ యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష కొనియాడారు. స్థానిక వీటిజేఎం అండ్ ఐవీటిఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న చేతులు లేని దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ జర్మనీ టెక్నాలజీతో దివ్యాంగులకు కృత్రిమ చేతులను అమర్చే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. దివ్యాంగులకు రోటరీ ఉచితంగా కృత్రిమ చేతులు అమర్చడం ద్వారా వారు జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకొని, మరింత ఆత్మవిశ్వాసంతో జీవన విధానాన్ని మెరుగు పరచుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. రోటరీ అధ్యక్ష కార్యదర్శులు ప్రగడ రాజశేఖర్, నిరంజన్ గుప్తా, ప్రతినిధులు ఇసునూరి అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాసరావులకు ఆమె అభినందనలు తెలిపారు.

కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన డాక్టర్ అనూష

గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తికి వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దున్న సాంబయ్య మాట్లాడుతూ జస్టిస్‌పై దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి. అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈనెల 28వ తేదీన చలో అమరావతికి పిలుపునిచ్చామని తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి - చేబ్రోలు

గావాయ్‌పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేబ్రోలులో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ బి.శ్రీనివాసరావుకు, ఆర్ఐ పెరుగు శ్రీనివాస్‌రావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ గవాయ్ దాడి చేసిన వ్యక్తిపై సుమోటోగా కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పి జిల్లా అధ్యక్షులు ముక్కిపూడి హృదయ రాజు, డి.పోలరాజు, విహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు, కారుమూరి ఆదం మాదిగ, ఎంఎస్‌పి మండల అధికార ప్రతినిధి, కె.సెల్వమణి మాదిగ, ఎంఎంఎస్ మండల అధ్యక్షులు, కొండపాటి నవమణ తదితరులు పాల్గొన్నారు.

23న పిడియాట్రిక్ కార్డియాలజీ వైద్య శిబిరం

ప్రజాశక్తి - తెనాలి

ఈనెల 23న స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పిడియాట్రిక్ కార్డియాలజీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మధుబాబు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీరో నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన చిన్నారులకు శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రమేష్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణుల బృందం వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన చిన్నారుల తల్లిదండ్రులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ర్యాలీలో పాల్గొన్న వైద్య బృందం

ముందుగా గుర్తిస్తే బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ

ప్రజాశక్తి తెనాలి

ముందస్తు గుర్తింపుతో బ్రెస్ట్ క్యాన్సర్‌ను నివారించవచ్చని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వి.ప్రియాంక అన్నారు. శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 1985 నుంచి ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను పింక్ నెలగా, పింక్ రిబ్బన్ గుర్తు గా పరిగణించి బ్రెస్ట్ క్యాన్సర్ నివారణకు చర్యలు చేపట్టిందన్నారు. ఆడవారిలో రొమ్ము క్యాన్సర్ 40-50 ఏళ్ల మధ్య వయస్సులకు సోకుతుందని, ముందస్తుగా గుర్తించకపోవడంతో ప్రమాదంలో చిక్కుకుంటున్నారన్నారు.ర్యాలీలో ఉపాధ్యాయుని ఎ.అరుణకుమారి, జి.అనిల్ కుమార్, ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, ఎస్.ఉమాకాంత్, జె.రవికుమార్, బి.మల్లేశ్వరరావు, టి.రామప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మలేరియా, ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ల చోరీపై ప్రజల్లో అవగాహన

ప్రజాశక్తి - పెదకాకాని

దేశ వ్యాప్తంగా మోడీ ప్రభుత్వం ఓట్ల చోరీని చేసి తిరిగి అధికారంలోకి రావడం కోసం చేస్తున్న కుటిల యత్నాలు ప్రజలందరికీ తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం అవగాహన కల్పించేందుకు సంతకాల సేకరిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జొన్నల వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నియోజకవర్గ ఇంచార్జ్ గాదె నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నికల సంఘాని ఉపయోగించుకొని పాల్పడుతున్న దొంగ ఓట్ల మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజా ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంబూరు సువర్ణ వర్మ, మండల మహిళా అధ్యక్షురాలు తోట సువర్ణ కుమారి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు యల్లా కిషోర్, సామాజిక వేత్త గారపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యార్డుకు నాలుగు రోజులు సెలవు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డుకు వరుసగా నాలుగు రోజులు సెలవులు వచ్చాయి. ప్రతి శనివారం, ఆదివారం మామూలుగానే వ్యాపార లావాదేవీలు ఉండవు. సోమవారం దీపావళి సెలవు కాగా మంగళవారం అమావాస్య కారణంగా వ్యాపారస్తులు సెలవు అడిగిన మీదట ఆరోజు కూడా సెలవు ప్రకటించినట్లు యార్డు సెక్రెటరీ జేవీ సుబ్బారావు తెలిపారు. దీనితో రైతులు బుధవారం వరకు యార్డుకు అమ్మకానికి పసుపు తీసుకురావద్దని తెలిపారు. కాగా శుక్రవారం యార్డులో ఎటువంటి కొనుగోళ్లు జరగలేదు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - తెనాలి

పైపులైన్ల మరమ్మతుల కారణంగా శనివారం 7 నుంచి 11వ వార్డు పరిధిలో రక్షిత మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు కమిషనర్ జె.రామ అప్పలనాయుడు శుక్రవారం తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పులిచింతల ఎస్‌డిసి బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.గాయత్రీని బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. గాయత్రీ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

గుంటూరు జెడిఎగా పద్మావతి నియామకం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా ఎం.పద్మావతి నియమితులయ్యారు. ప్రస్తుతం డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న పద్మావతి జెడిఎగా పదోన్నతి పొంది గుంటూరులో నియమితులయ్యారు. కాగా ప్రస్తుతం గుంటూరు జెడిఎ పోస్టుకు ఎ.నాగేశ్వరరావు గత కొంత కాలంగా ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చూస్తున్నారు.

బహుమతులు అందచేస్తున్న సూర్యనారాయణ తదితరులు

చలపతిలో ముగిసిన కబడ్డీ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు

ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రెండ్రోజులపాటు నిర్వహించిన మహిళల కబడ్డీ టోర్నమెంట్ ముగిసింది. పోటీల్లో నర్సరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రథమ బహుమతిని, తెనాలి జెఎంజె డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతి, గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ అండ్ సైన్స్ విభాగం తృతీయ బహుమతిని, గుంటూరు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చతుర్ధ బహుమతిని సాధించాయి. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం యోగా కోఆర్డినేటర్ డాక్టర్ డి. సూర్య నారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి మూలాధారాలని అన్నారు. కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు. ప్రతి విద్యార్థిని క్రీడల్లో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవితానికి దారితీయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు చలపతి విద్యాసంస్థల చైర్మన్ వై.వీ ఆంజనేయులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

మలబార్‌లో వజ్రాభరణాల ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మలబార్ గోల్డ్, డైమండ్స్ గుంటూరు షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రముఖ వైద్యులు డాక్టర్ హేమజ మామిడాల, డాక్టర్ కె.వి. పవన్ కుమార్, వ్యాపార వేత్త పెద్ది రమణారావు శుక్రవారం ప్రారంభించారు. ఈనెల 22 వరకు డైమండ్ షో కొనసాగుతుందని షోరూమ్ నిర్వాహకులు తెలిపారు. ఈ "డైమండ్స్ షో" సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. అన్ని బంగారు, అన్కట్ మరియు రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 శాతం, వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30 శాతం తగ్గింపు ప్రకటించారు. కార్యక్రమములో నదీర్, జితిన్, గోపికిరణ్ పాల్గొన్నారు.

నవంబర్ 29, 30 పల్నాడు బాలోత్సవం

విద్యార్థులు ప్రతిభచూపాలి : న్యూటన్స్ ఇంజినీరింగ్ కాలేజి చైర్మన్ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

బాలోత్సవం బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న జున్నా శ్రీనివాసరెడ్డి తదితరులు

మాచర్ల నియోజకవర్గంలోని విద్యార్థులు పల్నాడు బాలోత్సవంలో పాల్గొని ప్రతిభ చూపాలని న్యూటన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ అండ్ డైరెక్టర్ జున్నా శ్రీనివాసరెడ్డి అన్నారు. నవంబర్ 29,30 తేదీ లలో నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కాలేజి వేదికగా జిల్లా స్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు జరగనున్నాయి. శుక్రవారం పల్నాడు బాలోత్సవం బ్రోచర్లను జున్నా శ్రీనివాసరెడ్డి దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బాలోత్సవ కమిటీ ఇంచార్జి ఆయేషా సుల్తానా మాట్లాడుతూ సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్, మూడు విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శాస్త్రీయ నృత్యం, పాటలు, వ్యాస రచన, కథ రచన, కథ విశ్లేషణ, కోలాటం, హ్యాండ్రైటింగ్, సైన్స్ ప్రయోగాలు, స్పెల్ బి, ఏకపాత్రాభినయం, మైమ్, మ్యూజిక్, మిమిక్రీ, ప్రాజెక్టులు, డిబేట్, క్విజ్, లఘునాటికలు, అంతర్జాలంలో అన్వేషణ, కోలాటం, రంగవల్లులు, బుర్రకథ, కథ చెప్పడం, తెలుగు పద్యాలు, రైమ్స్, మెమొరీ టెస్టు, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, వక్తృత్వం, విచిత్ర వేషధారణ, మ్యాథ్స్ క్విజ్, మట్టితో బొమ్మలు, జానపద నృత్యం తదితర 65 అంశాలలో పోటీలు జరుగుతాయన్నారు. నవంబర్ 15 లోగా పోటీలలో పాల్గొనే విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్‌కి ఎలాంటి రుసుము లేదని బాలోత్సవ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట కోటేశ్వరరావు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ ఆర్గనైజేషన్ హెడ్ నెల్లూరి బ్రహ్మయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ కోట సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ భవనాల ముఖ చిత్రం మారాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ భవనాలలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాల ముఖచిత్రాలు మారాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. వివిధ ఇంజినీరింగ్, సంక్షేమ శాఖలతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వసతిగృహాల భవనాలు సుందరంగా, ఆహ్లాదకరంగా మారాలని, తద్వారా అందులో ఉంటున్న విద్యార్థుల మానసిక స్థితిలో మార్పు వస్తుందని అన్నారు. ప్రభుత్వ భవనాల్లో ఉన్న 20 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 8 బిసి సంక్షేమ వసతి గృహాలు, 3 గిరిజన సంక్షేమ వసతి గృహాలుతో సహా అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు గుర్తించాలని ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి అవసరాన్ని గుర్తించి, తగిన అంచనాలు తయారు చేయాలని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పరిసరాలు, రక్షిత తాగునీరు, ఆహ్లాదకర వాతావరణం అందాలన్నారు. రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, నాణ్యతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. గృహ నిర్మాణంలో స్లాబ్ దశలో ఉన్న ఉన్నవాటిని పూర్తి చేయటానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య శాఖ పర్యవేక్షక ఇంజనీర్ డి.శ్రీనివాసులు మాట్లాడుతూ అమృత్ పథకం కింద ఏడు ప్రాజెక్ట్‌లకు రూ.331 కోట్లు మంజూరు అయ్యిందన్నారు. తక్కెళ్ళపాడు నుండి బుడంపాడు వరకు పైపులైన్లు వేసి ఏటుకూరు గ్రామం వద్ద ఐదు లే అవుట్లకు నీరు ఇచ్చుటకు పనులు చేపడుతున్నామని వివరించారు. గోరంట్ల వద్ద రిజర్వాయర్ పూర్తి చేయడం ద్వారా చుట్టు ప్రక్కల గ్రామాలకు కూడా నీరు అందించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆర్అండ్‌బి ఎస్ఈశ్రీనివాస మూర్తి మాట్లాడుతూ మంగళగిరి - తాడికొండ రహదారి నిర్మాణంలో నిడమర్రు వద్ద ఆక్రమణలు తొలగించాల్సి ఉందని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారుల సంస్థ అధికారి మాట్లాడుతూ విజయవాడ బైపాస్ రహదారితో పాటు ఇతర ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. కొండవీటి కోట, చినకాకాని వద్ద పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. పనులను 12 ప్యాకేజీల్లో చేపట్టుట జరుగుతుందని, 2029 నాటికి పూర్తి చేయాలని కార్యాచరణ ఉందన్నారు. టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఉమా శంకర శాస్త్రి మాట్లాడుతూ టిడ్కో కాలనీలలో మురుగునీటి శుద్ధి పనులు పూర్తి అయ్యాయన్నారు. వెంగళరాయపాలెంలో మౌలిక వసతుల కల్పన జరుగుతోందన్నారు. గృహ నిర్మాణసంస్థ జిల్లా అధికారి ప్రసాద్ మాట్లాడుతూ దీపావళి తరువాత గృహ ప్రవేశాలకు చర్యలు చేపట్టామన్నారు. ప్రత్తిపాడు మండలం కొత్తూరు, చేబ్రోలు మండలం సెలపాడు తదితర లే అవుట్లు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమంలో 223 పనులు పూర్తి చేశామని, పి.యం.శ్రీ క్రింద 71 పనులు పూర్తి చేశామని, 10 పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని సర్వ శిక్షా అభియాన్ కార్యనిర్వాహక ఇంజినీర్ రవీంద్ర తెలిపారు. చిన కాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటిజం కేంద్రాన్ని తయారు చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో జిఎంసి ఎస్ఈ సుందరరామిరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలి

ఆర్టీసీ సేవలు మెరుగు పరచండి : పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో ఆర్టీసీ సేవలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. బస్టాండ్లలో తాగు నీరు, టాయిలెట్లు వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్న పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులపై మహిళలకు ఉచితం అని స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణీకులతో సౌమ్యంగా ప్రవర్తించేలా కౌన్సెలింగ్ నిర్వహించాలని సమయ పాలనతో బస్సులు నడపాలన్నారు. జిల్లాలో పలు జెడ్పీ పాఠశాలలు, జూనియర్ కళాశాలకు మారిన టైమింగ్స్ ప్రకారం బస్సులు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అజిత కుమారి, డీఈవో చంద్రకళ పాల్గొన్నారు.

మహిళా-శిశు సంక్షేమ శాఖ సక్రమంగా పనిచేయాలి

జిల్లాలో మహిళా-శిశు సంక్షేమ శాఖను సక్రమంగా పనిచేసేలా చూడాలని, అవసరాన్ని బట్టి పిల్లలను, గర్భిణులను, బాలింతలను రోజువారి కార్యక్రమాలను సక్రమంగా ప్రభుత్వ నిర్దేశిత ప్రకారం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మహిళా-శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన శాఖా పరమైన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాఖ పనితీరు మెరుగుపరుచుకోవాలని రోవారి విధులు ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలన్నారు. టీనేజ్, ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాలు నివారణ, పోషకాహార లోపానికి గురైన పిల్లలను గుర్తించి పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలని సిడిపిఓలను సూపర్వైజర్లకు ఆదేశించారు. జిల్లా మహిళా-శిశు సంక్షేమ సాధికారత అధికారిని ఎం. ఉమాదేవి, బాల సంక్షేమ సమితి కార్యాలయ సభ్యులు సౌరిరాజు, వన్ స్టాప్ సెంటర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెలోడీయోసిస్‌పై విజయం

వైరస్ నుంచి బయటపడ్డ తురకపాలెం వాసి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాట్లాడుతున్న డాక్టర్ రమణ యశస్వి, తురకపాలెం వాసి ఎలీషా

ఇటీవల తురకపాలెం వాసులను కలవరపెట్టిన మెలోడీయోసిస్ వైరస్‌తో పోరాడి కోలుకున్న వ్యక్తి ఉదంతం ఇది. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో దాదాపు రెండు నెలలు పాటు చికిత్స పొంది తురకపాలెంకు చెందిన పి. ఎలీషా(42) పూర్తి స్వస్థతతో ఇంటికి చేరాడు. గత ఆగస్టు 21న గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో తీవ్రమైన జ్వరము, కీళ్ల నొప్పులతో చేరారు. అప్పటికి తురకపాలెంలో కొత్త వైరస్ కనుగొన్నారు. ఈ నేపథ్యంలో అప్పటి కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలతో సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి. రమణ స్వతహాగా ఆర్థోపెడిక్ సర్జన్ కావడంతో మోకాళ్ళ నుండి ఒక లీటర్ ఫ్లూయిడ్ సేకరించి పరీక్షలు నిర్వహించగా అతనికి బర్కోల్డిఎస్ వైరస్ అనగా మెలోడీయోసిస్ ఉందని నిర్ధారించారు. ఎలీషాకు ప్రత్యేకమైన వైద్యాన్ని రెండు నెలలపాటు అందించారు. ఒక కోర్స్ ద్వారా యాంటీబయోటిక్స్, మోకాళ్ళకు సంబంధించిన ట్రీట్మెంట్ చేయడం ద్వారా సుదీర్ఘ వైద్య చికిత్సతో ఎలీషా సాధారణ స్థితికి చేరుకున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ రమణ తెలిపారు. తురకపాలెం వాసి పి ఎలీషా మాట్లాడుతూ ఆస్పత్రిలో తనకు మెరుగైన చికిత్స జరిగిందన్నారు. కేవలం వైద్యుల సేవలు, నిరంతర పర్యవేక్షణ కారణమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు పర్యటించి ఆరోగ్య పరిస్థితిని కనుగొన్నారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ ప్రత్యేకంగా తురకపాలెం కేసుల పైన దృష్టి పెట్టమని ఎప్పటికప్పుడు ఆరోగ్య స్థితిని తెలుసుకుంటూ పర్యవేక్షించారని తెలియజేశారు. డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ మాట్లాడుతూ తురకపాలెం ప్రజలు ఏదన్న ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు వెంటనే ఆసుపత్రికి రావలసిందిగా ఆలస్యం చేయకూడదని కోరారు. ఇక్కడ వైద్యం అందట్లేదు అన్న అపోహలు నమ్మొద్దని, ఎంతో శ్రద్ధతో వైద్యం అందిస్తున్నామని చెప్పడం కోసం ఎలీషా అనే వ్యక్తి ఒక ఉదాహరణగా ఉన్నా రని తెలిపారు. తురక పాలెం కేసులు పట్ల భయం నెలకొన్న పరిస్థితుల్లో నర్సింగ్ సిబ్బంది, నాలుగో తరగతి సిబ్బంది, మైక్రో బయాలజీ సిబ్బంది ఎటువంటి భయం లేకుండా వైద్య చికిత్స అందించడంలో తోడ్పడినందుకు డాక్టర్ ఎస్-ఎస్వి వారికి కృతజ్ఞతలు తెలిపారు.